మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు
జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయిక్రిష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
మంగళవారం | 12 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 5

# సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల తేదీలు ఖరారు

మంచిర్యాల, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): సింగరేణి ఎన్నికల్లో ఎన్నికల జరుగుతాయా లేదా అనే దానికి తెరపడినట్లే. సోమవారం హైదరాబాద్ లో సింగరేణిలోని 15 గుర్తింపు సంఘాలతో డిప్యూటీ సిఎల్సి కార్యాలయంలో విన్నికల నిర్వహణ విషయం పై తీవ్ర స్థాయిలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ నెల 22న సమావేశాన్ని నిర్వహించి ఎన్నికల షెడ్యూలు విడుదల చేయటానికి రెండు సంఘాలు మినహా మిగతా యూనియన్లు అంగీకరించాయి. అక్టోబర్ 28వ తేదీన ఎన్నికల నిర్వహణకు ఒప్పందం జరిగింది. ప్రస్తుతం సింగరేణిలో గుర్తింపు సంఘంగా బిఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం తెలంగాణా బొగ్గు గని కార్మిక సంఘం కొనసాగుతుంది. 2017 ఎన్నికలు జరుగగా, ఆరు





సంవత్సరాల తర్వాత తిరిగి ఇపుడు సింగరేణిలో ఎన్నికల నగారా మోగినట్లే. ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్న నామినేషన్ల దాఖలు ప్రక్రియ, 9న పరిశీలన పూర్తి చేసి 10వ తేదీన గుర్తులు కేటాయించనున్నారు. 28వ తేదీన ఎన్నికలు నిర్వహించి, అదే రోజున ఓట్లను లెక్కించనున్నారు. కాగా ఎన్నికలు నిర్వహించేంతవరకు టిబిజికెఎస్‌తో పాటు మిగతా అన్ని యూనియన్లను కూడా సమానంగా చూడటానికి అన్ని మైన్స్ డిపార్ట్మెంట్స్ కి అన్ని ఏరియాల జిఎంలకు లేఖ రాస్తామని డిప్యూటీ సిఎల్సి హామీ ఇచ్చినట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి ) రాష్ట్ర అధ్యక్షుడు వి.సీతారామయ్య లు తెలిపారు.

---

## ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీవాణి




శంకరపట్నం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్)ః శంకరపట్నం ఎంపిడివోగా ఎన్.శ్రీవాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడివో మహమ్మద్ బషీరుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలికారు.

## ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### కరీంనగర్ కలెక్టర్ డాక్టర్ గోపి

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (మనం న్యూస్)ః ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజలు సమర్పించే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రజాసమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా సోమవారం 268 ఫిర్యాదులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యలను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 268 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 43, కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 26, తహసీల్దార్ గంగాధర కార్యాలయానికి 13, తహసీల్దార్ మానకొండూర్ కార్యాలయానికి 12, తహసీల్దార్ రామడుగు కార్యాలయానికి 10, తహసీల్దార్ వీణవంక కార్యాలయానికి 9 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 155 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఇంచార్జ్ డిఆర్ఓ పవన్ కుమార్, కరీంనగర్ ఆర్డిఓ కె. మహేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన తొగరు మల్లారెడ్డి



కొత్తపల్లి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): మొగ్దుంపురు గ్రామానికి చెందిన బిజెపి నాయకులు తొగురు మల్లారెడ్డి సోమవారం మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మీ సేవా కార్యాలయంలో మంత్రి గంగుల ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, మేయర్ సునీల్ రావు, ముగ్దంపూర్ సర్పంచ్ జక్కం నర్సయ్య, ఎంపిటిసి సభ్యులు అంజిరెడ్డి, ఫ్యాక్స్ చైర్మెన్ శ్యాంసుందర్ రెడ్డి, దుర్శేడ్ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్ గౌడ్, నగునూరు సర్పంచ్ ఉప్పుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 11(మనం న్యూస్ ): పట్టణంలోని పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సోమవారం మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పంచాయతీ రాజ్ శాఖ నుంచి మరిన్ని మెరుగైన సేవలు అందించడానికే పట్టణంలో కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. రీ ఆర్గనైజెషన్ లో భాగంగా పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో మండలాల, పట్టణ పరిధిలో ఎలాంటి సమస్యలు తలెత్తిన సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని ఇందులో భాగంగానే పాలనలో పలు సంస్కరణలు తీసుకువచ్చినట్లు వివరించారు. కార్యాలయం అందుబాటులోకి రావడం వలన రైతులకు, ప్రజలకు అన్ని రకాల సేవలు త్వరగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ అన్నం మంగ,జడ్పీటీసీ ముత్తే సత్తయ్య, పీ ఆర్ ఎస్ ఈ వెంకట్రావ్, డిప్యూటీ ఆర్ ఈ జాదవ్ ప్రకాష్, డీ ఈ ఈ హరీష్, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఏ ఈ లు శృతి,సుబ్బా రెడ్డి, విక్రమ్ రెడ్డి, జె టీ ఓ సాయజుద్దీన్ తో పాటు జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట్ మండలాల సర్పంచ్ లు, కౌన్సిలర్లు, కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.




# ప్రజావాణికి సమస్యల వెల్లువ









మంచిర్యాల, సెప్టెంబర్ 11 (మనం న్యూస్ ): కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఏకరువు పెట్టారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూజిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సభావత్ మోతిలాల్ దరఖాస్తులను స్వీకరించారు. వివిధ రకాల సమస్య లతో మంచిర్యాల, చెన్నూరు, లక్సెట్టిపేట్, నస్పూర్, భీమిని, తాండూర్ ,బెల్లంపల్లి, తదితరుల ప్రాంతాల బాధితులు తరలి వచ్చి బాధలను అదనపు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

**: నా భూమిని రిలీజ్ చేయండి:**

**: అందుగుల భాగ్య, మందమర్రి**

మందమర్రి శివారులోని సర్వే నంబర్ 213 లో 7 ఎకరాల 29 గుంటల భూమిని వివాదం లోకి నెట్టి అగమాగం చేస్తున్నారు. మా మామ అందుగుల రాజమల్లు ద్వారా మాకు భూమి వచ్చింది. కొందరు ఆక్రమణకు పాల్పడితే ఐటిడిఏ కోర్టులో పిర్యాదు చేసాను. ఆ భూమిని కొలిసి ఇవ్వాలని మంచిర్యాల ల్యాండ్స్ సర్వే ఏడి కి కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై ఆక్రమణ ల దారులు హైకోర్టుకు వెళ్లి వాదనలు జరుగగా, తిరిగి ఉట్నూర్ కే పంపించారు. అయితే వివాదంలో ఉన్న భూమి 2 ఎకరాలు అయితే మొత్తం భూమిని బ్లాక్ చేశారు. మాకు రైతు బంధు, ఇతర లావాదేవీలు జరగడం లేదు. కోర్టు తుది తీర్పు వచ్చే వరకు వివాదంలో ఉన్న రెండు ఎకరాలు బ్లాక్ చేసి మిగిలిన ఐదు ఎకరాల 29 గుంటల భూమిని రిలీజ్ చెయ్యాలి.

: బీడీ పెన్షన్ కావాలి:

: శ్రీజ, పాత గర్మిళ్ల

కొన్ని సంవత్సరాలుగా బీడీ కార్మికులకురాలిగా పని చేస్తున్నాను. చాలీ చాలని ఆదాయంతో కుటుంబాన్ని సాకా లంటే కష్టం అవుతున్నది. నాకు బీడీ పెన్షన్ మంజూరు చెయ్యాలని కోరుకుంటున్నాను.

: పట్టా పాస్ బుక్ ఇవ్వడం లేదు:

: జంజీరాల్ మైసయ్య, కకాసిపేట

కాశీపేట మండలం కాంకలాపూర్ గ్రామ శివారులో 2012 మే నెలలో 20/24/1 లో ఎకరం 22 గుంటల భూమిని కొన్నాము. అప్పటి నుంచి కాస్తులోనే ఉన్నాము. వ్యవసాయమే మా జీవనాధారం. భూమి పహాని ఉంది, ఆన్లైన్లో కూడ నమోదు చేసాము. ఇప్పటి వరకు పట్టా పాస్ బుక్ రాలేదు. ప్రభుత్వం అందించే పథకాలు కోల్పోతూ ఆర్థికంగా నష్ట పోతున్నాము. పట్టా పాస్ బుక్ ఇవ్వాలని వేడుకుంటున్నాను. నా కొడుక్కి దేవపూర్ ఒరియంట్ సిమెంట్ కంపెనీ లో ఉద్యోగం ఇయ్యాలి. : షేక్ నభీ

సాహెబ్ 1983 లో దేవపూర్ లో కంపెనీకి రైల్వే లైన్ కోసం నా భూమి తీసుకున్నారు. ఉద్యోగం ఇస్తామన్నారు. సెకండ్ ప్లాంట్ అయిన తర్వాత ఉద్యోగం ఇస్తాం, ఇపుడు పైసలు తీసుకోండి అంటే నేను నాతో పాటు రైతులు తీసుకోలేదు. అయితే 1986 లో నా 20 గుంటల భూమికి 4వేల479 రూపాయలు ఇచ్చారు. సెకండ్ ప్లాంట్ కోసం ఇన్నాళ్లు చూసాను. అపుడు నా వయస్సు 20 ఇపుడు 60 దాటుతున్నది. నాకు గుండె ఆపరేషన్ అయింది. కావున నా కుమారునికి ఉద్యోగం ఇప్పించమని కలెక్టర్ కు చెప్పుకోవడానికి వచ్చాను.

# ఎల్లంపల్లి ముంపు బాధితులకు నష్టపరిహారం చెల్లించే వరకు పోరాటం ఆగదు

## బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్

మంచిర్యాల, సెప్టెంబర్ 11 (మనం న్యూస్ ): హాజీపూర్ మండలంలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించేవరకు బిజెపి పోరాటం ఆగదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి స్పష్టం చేశారు. సోమవారం రఘునాథ్ ఆధ్వర్యంలో కర్ణమామిడి, పగిడిపల్లి , కొండపల్లాలి, రాపల్లిలి, ననూర్, గుడిపేట్, చంచానాపూర్‌లకు చెందిన బాధితులు కదం తొక్కారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్లిన బిజెపి నాయకులు, ముంపు బాధితులను పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కలెక్టర్ కార్యాలయం గేట్ ఎదుట బైఠాయించి కలెక్టర్ గానీ జాయింట్ కలెక్టర్ వచ్చే దాకా కదిలేది లేదనినిరసన తెలిపారు. దాదాపు రెండు గంటల పాటు కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య జరిగిన తోపులాటలో పలువురు ముంపు బాధితులకు గాయాలయ్యాయి. చివరకు జాయింట్ కలెక్టర్ వచ్చి బాధితుల వద్ద నుండి దరఖాస్తులు తీసుకొని నెల రోజుల్లో సమస్యలు పరిష్కరించి బాధితులకు పెండింగ్ లో బకాయిలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు ముంపు బాధితులను గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, గత 9 సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణం కోసం ముంపు బాధితులు తమ భూములను త్యాగం చేసినప్పటికీ ప్రభుత్వం మాత్రం బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రాజెక్టు నిర్మాణంలో కమిషన్లు దండుకున్నారే తప్ప బాధితులకు నష్ట పరిహారం చెల్లించడంలో అన్యాయం చేశారని ఆరోపించారు.



ముంపు బాధితులకు నష్ట పరిహారం చెల్లించే వరకు బిజెపి అండగా ఉండి వారి తరపున పోరాటం చేస్తుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ చెప్పిన నెల రోజుల గడువులోగా బాధితులకు నష్ట పరిహారం చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రజినిష్ జైన్, హాజీపూర్ మండల అధ్యక్షులు బొలిషెట్టి తిరుపతి, నాయకులు బియ్యాల సతీష్ రావు, మడిపెల్లి సత్యం, గడ్డం స్వామి రెడ్డి, ఉట్నూరి రాజనర్సు, బొడ్డు తిరుపతి, హనుమాండ్ల శ్రీనివాస్, చౌతకారి రాకేష్, పెద్ద సంఖ్యలో ముంపు బాధితులు పాల్గొన్నారు.

## మంత్రి గంగుల అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టేందుకే

# ఎన్నికల బరిలో ఉంటా

### బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని దీర్ఘకాలంగా నెలకొన్న ప్రజా సమస్యల పై పూర్తి అవగాహనతో అనేక పోరాటాలు చేయడమే కాకుండా జిల్లా మంత్రి గంగుల కమలాకర్ చేస్తున్న అవినీతి, అక్రమాలకు చెక్ పెట్టాలని కార్యకర్తలు, ప్రజలు కోరుకుంటున్నారని, వారి అభీష్టం మేరకే కరీంనగర్ అసెంబ్లీ నుండి పోటీ చేయనున్నట్లు బిజెపి రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం కరీంనగర్ నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలతో వాహనాలలో తరలివెళ్లి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు నల్లు ఇంద్రాసేనా రెడ్డికి దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, ప్రస్తుతం మంత్రి హోదాలో కొనసాగుతున్న గంగుల కమలాకర్ అభివృద్ధి పేర అక్రమంగా కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ అండదండలతో ఇసుక, గ్రానైట్, వ్యాపారాలే కాకుండా కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ పనులలో పెద్ద ఎత్తున కమీషన్లు తీసుకుంటూ నాణ్యతలేని పనులకు ఆయన కారకులవుతున్నారన్నారు. ఇదే కాకుండా ప్రభుత్వ, ప్రైవేట్ భూముల కబ్జాలకు పాత్రదారుడిగా, సూత్రదారుడిగా తన అనుచరుల చేత కబ్జాలకు పాల్పడుతూ భూముల స్వాహాకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో నేటికి మంచినీటి సమస్య పరిష్కరించలేదని, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అసెంబ్లీ పరిధిలోని గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకపోవడమే కాకుండా వారికి న్యాయపరంగా రావాల్సిన పంట నష్టపరిహారం నేటికి మంత్రి గంగుల ఇప్పించలేదని మహేందర్ రెడ్డి విమర్శించారు. అలాగే నేటికి ఆటోనగర్ లో ఉన్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కారం చూపకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఆనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఇలా చెప్పుకుంటే పోతే అనేక సమస్యలకు మంత్రి గంగుల కమలాకరే ప్రధాన కారకుడని ప్రజలు గుర్తించారన్నారు. తనకు అవకాశమిస్తే ఈ సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అసెంబ్లీ పరిధిలో అమలయ్యేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల వినూత్న నిరసన

### మోకాళ్లపై నిలబడి కెసిఆర్ చిత్రపటం ముందు భజన



కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): విద్యాశాఖలోని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు వినూత్న నిరసన చేపట్టారు. తమను ఉద్యోగాల్లో పర్మినెంట్ చేయాలని కోరుతూ కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట గత 11 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతోన్న కాంట్రాక్టు ఉద్యోగులు సోమవారం కెసిఆర్ చిత్రపటం ముందు మోకాళ్లపై నిలబడి భజనతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ అక్కి బాలకిషన్, కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ట్రెజరర్ రాజు, టౌన్ కన్వీనర్ వెంకటస్వామి, అసెంబ్లీ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, సిరిసిల్ల అంజయ్య, వెంకన్న గౌడ్‌లు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని, అప్పటివరకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగులకు 10 లక్షల బీమా, ఐదు లక్షల రూపాయల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులందరికీ 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జెఎసి జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, సిఆర్పిల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండా రాజిరెడ్డి, పార్ట్ టైం ఇన్స్పెక్టర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కనుకుల రమేష్, నాయకులు మహేష్, అశోక్, సత్యం, డిపిఓ స్టాఫ్ రాజశేఖర్, శ్రీనివాస్, భరత్, శ్రీనివాస్, ప్రభాకర్, రవిచంద్ర, బీస రమేష్, మహేందర్, రమేష్, నరోత్తం, నాగరాజు, మధు, రవిబాబు, చక్రపాణి, తిరుపతి, మహేష్, శ్రీనివాస్, మహిళా ఉద్యోగులు నీరజ, సుజాత, శ్రీలత మంగ, పద్మ, రజిత,కళావతి,అనిత, రాజేశ్వరి,తిరుమల,రజనీ,వనిత,మంజుల, స్వప్న,కీర్తి, శ్రీకన్య, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాత్రిపూట ఇండ్లకు వచ్చి అరెస్టులు చేయటం సిగ్గుచేటు

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం సాగిస్తోన్న ఆశా కార్యకర్తల ఇండ్లల్లోకి పోలీసులు రాత్రిపూట జొరబడి అరెస్టులు చేయడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ విమర్శించారు. మహిళలని కూడా చూడకుండా ఉగ్రవాదుల మాదిరిగా పగలు, రాత్రి అని తేడా లేకుండా అరెస్టులు సాగించడం కెసిఆర్ దురహంకార పూరిత వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు సమాయత్తమవుతోన్న ఆశా కార్యకర్తలను కరీంనగర్ పోలీసులు అరెస్టు చేసి త్రీటౌన్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించిన రమేష్ మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతోన్న ఆశా కార్యకర్తలను రాత్రిపూట ఇండ్ల వద్దకు వెళ్లి భయభ్రాంతులకు గురి చేసి అక్రమ అరెస్టులు చేయటం ప్రభుత్వ పిరికితనంగా పేర్కొన్నారు. ఈ ఘటన వల్ల ప్రభుత్వం అభద్రతాభావంతో ఉందని స్పష్టమౌతోందన్నారు. అక్రమ అరెస్టులతో ఆశా కార్యకర్తల ఉద్యమాన్ని ఆపడం తెలివి తక్కువ తనమని, ఉద్యమం అణిచివేస్తే ఉధృతమవుతుందన్నారు. ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించకపోగా వారిని అణచివేయడం ప్రభుత్వ దిగజారుడుతనానికి పరాకాష్ట అని రమేష్ వ్యాఖ్యానించారు. వారితో వెట్టి చాకిరి చేయించుకోవడం తప్ప వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వము చర్యలు తీసుకపోవడం చాలా దుర్మార్గమన్నారు. అరెస్టు చేసిన ఆశా కార్యకర్తలను తక్షణమే విడుదల చేసి, వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ రాజగోపురానికి

## రసమయి ప్రత్యేక పూజలు

శంకరపట్నం, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి దేవస్థానం రాజగోపురం నిర్మాణం సందర్భంగా సోమవారం శాసనసభ్యులు రసమయి బాలకిషన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మలహల్ రావు, ఎంపిపి ఉమ్మెత్తల సరోజన, కొత్తగట్టు సర్పంచ్ కిషన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

### మూడు వందల మందితో కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎఎంసి చైర్మన్ నరసింహారెడ్డి



తిమ్మాపూర్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): మానకొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్‌కు చెందిన కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డితో పాటు ఇతర పార్టీలకు చెందిన దాదాపు మూడు వందల మంది నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డితో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాల్వ మల్లేశం, బుదారపు శ్రీనివాస్, దావు రాంరెడ్డి, కొత్త రాజిరెడ్డి, సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, పర్శరాములు, చిన్న కొమురయ్య, శ్యాంసుందర్ రెడ్డి లతో పాటు దాదాపు 300 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రేవంత్‌రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, తిమ్మాపూర్ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ బండారి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయ ణ రెడ్డి, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, గోపు మల్లారెడ్డి, యూత్ అధ్యక్షులు చెన్నబోయిన రవి, సంపత్ రెడ్డి, అజయ్ గౌడ్, పాల్గొన్నారు.

### బిజెపి ఆధ్వర్యంలో ఉదయనిధి స్టాలిన్ దిష్టి బొమ్మ దగ్ధం



మంచిర్యాల, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): సనాతన హిందూ ధర్మం పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆగ్రహిస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోయిని హరికృష్ణలు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాలనుండి పూర్వకాలం నుంచి సనాతన హిందూ ధర్మాన్ని పాటిస్తూ జీవనం సాగిస్తున్న హిందువులను కించపరిచే విధంగా మాట్లాడిన ఉదయనిది స్టాలిన్‌ను బర్తరఫ్ చేసి, శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాల గురించి అనుచిత వ్యాఖ్యలకు పాల్పడే వారి పట్ల ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజుల ప్రభాకర్, ముదాం మల్లేష్, ఆకుల సంతోష్, రాకేష్, బింగి సతీష్, అవిడపు సాయి, కావేటే మనీష్ తదితరులు పాల్గొన్నారు.




## షీ టీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సదస్సు

కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్): ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో రెబ్బెన మండలం తుంగెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం ఇంచార్జి సునీత మాట్లాడుతూబ ాలికలు ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటిలో ఎవరు కూడా వ్యక్తిగత ఫొటోలు సమాచారం ఉంచవద్దని సూచించారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఆప్స్ ద్వారానే మోసగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఫొటోలు మార్ఫింగ్ చేసి బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఈ నేపథ్యంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. మనుషుల అక్రమ రవాణా, చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకోవడం, బాల్యవివాహాలు, కాలపరిమితి విధించి అక్రమంగా సేవలు పొందడం శ్రమ దోపిడి, వ్యవస్థీకృత బిక్షాటన వంటి సమచారాన్ని పోలీసులకు అందించాలని తెలిపారు. ఆపద సమయాలలో పోలీసుల సహాయం పొందుటకు డయల్ 100 విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. బాల్య దశలోని పిల్లలను చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలలో చేర్చినట్లైతే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళలు, విద్యార్థినిలు వేధింపులకు గురైన సమయంలో వెంటనే షీ టీం నెంబర్ 87126 70564 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ , షీ టీం సభ్యులు శ్రీలత, స్వప్న, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 31వ వార్డు సమస్యలపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ రాజయ్య



మంచిర్యాల, సెప్టెంబర్ 11 (మనం న్యూస్ ): స్థానిక 31 వార్డు లోని అపరిష్కృత సమస్యలపై మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య స్పందించారు. తమ వార్డు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక కౌన్సిలర్ సురేష్ బల్దా మున్సిపల్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాజయ్య, సోమవారం మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్‌లతో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులోని వివిధ ప్రాంతాలను పరిశీలించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సురేష్ మాట్లాడుతూ 25 కోట్ల సిఎం ఫండ్ నుంచి తమ వార్డులో అభివృద్ధి పనులు చేపట్టాలని, త్వరితగతిన టెండర్లు పిలవాలని మున్సిపల్ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.

# బిసి కులాలు సంఘటితంగా పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యం




### మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు

### - మంచిర్యాలలో బిసి రాజ్యాధికార సాధన దీక్ష దివస్

మంచిర్యాల, సెప్టెంబర్ 10 ( మనం న్యూస్ ): బిసి కులాలన్ని ఏకమై సంఘటితంగా పోరాడితేనే రాజ్యాధికారం వస్తుందని మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాశరావు అన్నారు. మంచిర్యాలలో సోమవారం బిసి రాజ్యాధికార సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివాస్ రిలే నిరాహార దీక్షకు ఆయన ముఖ్య అథితిగా హాజరై సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరపున బిసిలకే టికెట్ ఇవ్వాలని కెసిఆర్, కెటిఆర్‌లకు విజ్ఞప్తి చేసారు. ఇప్పటికైనా బిసిలు మోసపోవద్దని తమకు టికెట్లు ఇవ్వాలని పోరాటం సాగించాలన్నారు. ఈ దఫా అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ సారి కేసిఆర్ వెనుకబడిన కులాలైన పద్మశాలి, ముదిరాజ్, యాదవ్, పెర్క కులాలకు టికెట్లు కేటాయించలేదని, ముగ్గురు గౌడ కులస్తులకు, ఇంకా మున్నూరుకాపు వారికి ఇచ్చారని తెలిపారు. ఇక ఆయన చేసిన సామాజిక న్యాయం ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ నియోజవర్గంలో ఏకులం వారైనా సరే బిసికి టికెట్ ఇస్తే తన భూమిని విక్రయించైనా సరే ఎన్నికల ఖర్చు కోసం 3 కోట్ల రూపాయల సహాయం చేస్తానని ప్రకాష్‌రావు సభాముఖంగా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ లో మాయావతి, ములాయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్‌లు, బీహార్ లో నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ లు వెనుకబడిన కులాల వారు కాదా..? రాజ్యాన్ని ఏలలేదా అని ప్రశ్నించారు. బిసిలు కాకుండా ఇక్కడ ప్రేమ్ సాగర్ రావు, దివాకేర్ రావు లలో ఎవరు గెలిచినా ఒకటే సామాజికవర్గం అని అన్నారు. మిగిలిన నాయకులు, ఆశావహులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇక్కడ నిలబడే బిసి అభ్యర్థిగా ఎవరికీ టికెట్ వచ్చినా కలసి కట్టుగా ఉండాలని తీర్మానించారు. ఈ నియోజక వర్గం లో పద్మశాలి, గౌడ, పెరిక, మున్నూరుకాపు, ముదిరాజ్ కులాల నాయకులు ఒకతాటి పైకి రావాలన్నారు. ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు బిసి లకు టికెట్ ఇయ్యకపోతే ఉద్యమించక తప్పదని, తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. డాక్టర్ చుంచు లక్ష్మణ్ అధ్వర్యంలో జరిగిన బిసి రాజ్యాధికార సాధన దీక్ష దివాస్ రిలే నిరాహార దీక్ష సభలో బిసి కుల సంఘాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లు కలసి పాల్గొన్నారు. సిపిఐ, బిజెపి, సిపిఎం, బిఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీలతో పాటు విశ్వబ్రాహ్మణులు, ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల యాజమాన్యాలు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ దీక్షలో ఎంఎల్‌ఏ ఆశావహ అభ్యర్థి గాజుల ముకేష్ గౌడ్, డాక్టర్ రమణ, నీటి శ్రీనివాస్, రాపోలు విష్ణు వర్ధన్, రఘునందన్, ఉదారి చంద్ర మోహన్ గౌడ్, బియ్యాల సత్తయ్య,ఇస్మాయిల్ ,జాగృతి అధ్యక్షుడు శ్రీనివాస్, ఐక్య వేదిక అధ్యక్షుడు రంగు రాజేశం, భవన నిర్మాణ సంఘం పడాల రామన్న, న్యాయవాది క్రరే లచ్చన్న, కటిక సంఘం అధ్యక్షుడు సత్తన్న పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఆత్మహత్య

లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 11(మనం న్యూస్) : మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన తులా సరోజన (80) అనే వృద్ధురాలు సోమవారం గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఎస్.లక్ష్మణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, మృతురాలు గత 5 సంవత్సరాల నుండి షుగర్, కాళ్ళ నొప్పులు, కాళ్ళ మంటలతో అవస్థ పడుతోందన్నారు. పలు ఆసుపత్రులలో చూపించి మందులు వాడిన రోగం తగ్గడం లేదని, గత పది రోజులుగా ఇబ్బందులు తీవ్రం కావడంతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కూతురు పారువెల్లి పుష్పలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశం

తిమ్మాపూర్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్) తిమ్మాపూర్ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధిపై చర్చించి, తక్షణ ఆర్థిక సహాయం కింద నిధుల ప్రొసీడింగ్ పత్రాలను ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులకు అందజేశారు. అనంతరం రసమయి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ మండలంగా ప్రతిష్టాత్మక అవార్డు గెలుపొందిన సందర్భంగా ఎంపిపి వనితతో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ సారధ్యంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయం గా కృషి చేస్తూ, గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, నివేశన స్థలాల పంపిణీ, గృహలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, వృద్ధాప్య పింఛన్లు, దివ్యాంగుల పింఛన్లు, దళిత, బిసి, మైనార్టీ బందు, వంటి అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి గ్రామీణ ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే విధంగా కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో అన్ని సంక్షేమ పథకాలను గ్రామాల లోని అర్హులైన లబ్ధిదారులందరికీ అందించే విధంగా కృషి చేస్తానని, ఈ సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియ అని దశల వారిగా వంద శాతం పూర్తి చేస్తామ ని హామీ ఇచ్చారు. గ్రామాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులు బోయిని కొమురయ్య, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు కొత్త తిరుపతిరెడ్డి, మన్నెంపల్లి సర్పంచ్ మేడి అంజయ్య లు మాట్లాడు తూ మానకొండూరు నియోజకవర్గాన్ని అన్ని



రంగాలలో అభివృద్ధి పరిచిన ఎమ్మెల్యే రసమయికి ధన్యవాదాలు తెలిపారు. మరింత అభివృద్ధికై ఆరాటపడుతున్న ఎమ్మెల్యే రసమయిని ప్రజాక్షేత్రంలో మళ్లీ మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటా మని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. మన్నెంపెల్లి సర్పంచ్ మేడి అంజయ్య మాట్లాడుతూ గ్రామాలలో గతంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లును చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. దీనిపై వెంటనే రసమయి స్పందిస్తూ పెండింగ్ బిల్లుల విషయమై సీఎం కేసీఆర్ తో చర్చించినట్లు, త్వరలోనే బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా శాఖల సంబంధిత అధికారులు అభివృద్ధి పనులపై నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్.వీరారెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, తహసిల్దార్ కే. కనకయ్య, సర్పంచులు బోయిని కొమరయ్య, రావుల రమేష్, మేడి అంజయ్య, దుంద్ర నీలమ్మ-రాజయ్య, జక్కాని శ్రీవాణి-రవీందర్, రెడ్డి త్రివేణి-తిరుపతి రెడ్డి, మాదాడి భారతి-నరసింహా రెడ్డి, ఉమారాణి, ఎంపీటీసీలు కొత్త తిరుపతిరెడ్డి, పద్మ లతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్

### ఘనంగా అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం



కొమురంభీం ఆసిఫాబాద్, సెప్టెంబర్ 11 (మనం న్యూస్)ః అటవీ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయం ఆవరణలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్ అధికారి శ్రీనివాస్ సంస్మరణార్థం ప్రతి సంవత్సరం అమరవీరుల సంస్మరణ దినాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. అటవీ అధికారులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా కలప స్మగర్లు, తీవ్ర వాదులతో పోరాటం చేసి, వారు చేసిన దాడులలో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల అత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి సేవలను గుర్తు చేశారు. ఇప్పటివరకు 3 దశాబ్దాలలో దాదాపు 30 మంది అటవీ అధికారులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అధికమంది కలప స్మగ్లింగ్ కాంట్రాక్టర్ల చేతిలో అమరులైననూ కొందరు వన్యప్రాణుల బారి నుంచి, మరికొందరు నక్సలైట్ల దాడులతో ప్రాణాలు వదిలారని తెలిపారు. ఏది ఏమైనా అడవుల సంరక్షణ తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అన్నారు. సిబ్బంది వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అడవుల సంరక్షణ లో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్అధికారి అప్పలకొండ, కార్యాలయ సిబ్బంది కీర్తిపాల్, జిల్లా, డివిజన్ కు చెందిన అటవి శాఖ సిబ్బంది, ఆసిఫాబాద్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

### - ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్

చిగురుమామిడి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్)ః మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బొల్లోనిపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపనా మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెలసతీష్ కుమార్ ఉత్సవాల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి, జిల్లా రైతు బంధు సభ్యులు సాంబారీ కొమురయ్య,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జక్కుల రవీందర్,సర్పంచ్లు సన్నీళ్ల వెంకటేశం, సుద్దాల ప్రవీణ్, బోయిని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,ఆర్గనైజింగ్ సెక్రటరీలు కల్వల రాజేశ్వర్ రెడ్డి,చెప్యాల శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ,విద్యార్థి విభాగం అధ్యక్షులు బోయిని మనోజ్, సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్ గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, పిల్లి వేణు,కొమ్ము కొమురయ్య, సిరాజ్, తోడేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పెరిక కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్‌గా మునీందర్

కొత్తపల్లి, సెప్టెంబర్ 11 (మనం న్యూస్)ః పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి వైస్ చైర్మన్ గా కరీంనగర్ శాన్వి విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్రంశెట్టి మునీందర్ ను నియమిస్తున్నట్లు సమితి చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ పెరిక కుల (పురగిరి క్షత్రియ) ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం, నిరుద్యోగ యువత, విద్యార్థుల భవిష్యత్తు కొరకు పేద వర్గాలకు ఆర్థిక సహాయం అందించేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్పొరేషన్ సాధన కొరకు తాను అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు, తనపై నమ్మకంతో పదవిని అందించిన చైర్మన్, కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

